జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
మంగళవారం, మార్చి 3, 2026 పేజీలు: 7





## ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం
# పరిష్కరించాలి

- కలెక్టర్ ఖుష్బూ గుప్తా - 148 వినతులు స్వీకరణ
- మండల అధికారులతో ఆన్లైన్ సమీక్ష


2 లో

## ఇంటర్ పరీక్షలను పారదర్శకంగా
# నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్


2 లో

## బాధితులకు త్వరితగతిన న్యాయం కల్పించాలి

జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు
ప్రజావాణి ద్వారా 12 ఫిర్యాదుల స్వీకరణ



**గద్వాల మార్చి 02 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** జోగుళాంబ గద్వాల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్యల పరిష్కారానికి మరొక సమర్థ వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలు మండలాల నుంచి వచ్చిన

-మిగతా 2లో..




# మారిన 'పది' పరీక్షల విధానం

- గతంలో వరుసగా వార్షికపరీక్షలు
- ఈసారి ఒక్కోపరీక్షకు మూడు నుంచి ఐదు రోజుల సమయం
- గ్యాప్ రోజుల్లో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు
- ప్రణాళిక రూపొందించిన ప్రభుత్వం

**నిజామాబాద్‌మార్చి 2(ప్రజాజ్యోతి):** పదో తరగతి వార్షిక పరీక్షల విధానంలో ప్రభుత్వం ఈసారి మార్పులు తీసుకువచ్చింది. మారిన విధానం ప్రకారం విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయడానికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసింది. ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. గత ఏడాది వరకు వార్షిక పరీక్షలు ఆదివారాలు మినహాయించి వరుసగా నిర్వహించేవారు. ఒక్కో పరీక్షకు మధ్యలో గడువు ఉండేది కాదు. ప్రస్తుతం మారిన విధానం ప్రకారం మార్చి 14 నుంచి ఏప్రిల్ 14 వరకు కొనసాగుతాయి. పరీక్షకు మధ్య గ్యాప్‌తో విద్యార్థులు బాగా చదివి పరీక్షలకు సిద్ధమై మంచిమార్కులు సాధించాలన్న లక్ష్యంతో ఈ విధానం అమలు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.

-మిగతా 2లో..

# మారిన 'పది' పరీక్షల విధానం

నిజామాబాద్మార్చి 2(ప్రజాజ్యోతి): పదో తరగతి వార్షిక పరీక్షల విధానంలో ప్రభుత్వం ఈసారి మార్పులు తీసుకువచ్చింది. మారిన విధానం ప్రకారం విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయడానికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసింది. ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. గత ఏడాది వరకు వార్షిక పరీక్షలు ఆదివారాలు మినహాయించి వరుసగా నిర్వహించేవారు. ఒక్కో పరీక్షకు మధ్యలో గడువు ఉండేది కాదు. ప్రస్తుతం మారిన విధానం ప్రకారం మార్చి 14 నుంచి ఏప్రిల్ 14 వరకు కొసాగుతాయి. పరీక్షకు మధ్య గ్యాప్తో విద్యార్థులు బాగా చదివి పరీక్షలకు సిద్ధమై మంచిమార్కులు సాధించాలన్న లక్ష్యంతో ఈ విధానం అమలు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.

– గ్యాప్ రోజుల్లో ప్రత్యేక కార్యాచరణ..

ప్రీఫైనల్ పరీక్షలు ముగియడంతో ప్రత్యేక కార్యాచణ ప్రకారం విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయడానికి విద్యాశాఖ ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేసింది. ప్రీ ఫైనల్ పరీక్షల సమాధాన పత్రాలను దిద్ది వాటిని తల్లిదండ్రులకు పంపించాల్సి ఉంటుంది. విద్యార్థులు ఎక్కడ వెనుకబడి ఉన్నారో, ఎక్కడ తప్పులు రాస్తున్నారో ఉపాధ్యాయులు గుర్తించి సరైన సమాధానాలు రాసేలా చూడాలి. ఈ పరీక్షల ఆధారంగా విద్యార్థులను మూడు గ్రేడ్లుగా తయారు చేసి వారిలో సామర్థ్యాలు పెంచడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి. పాస్ అయ్యే అవకాశం తక్కువ ఉన్న వారు, యావరేజ్ మార్కులు తెచ్చుకునే వారు, మంచి మార్కులు సాధించేవారు అనే గ్రేడ్లుగా విభజించాలి. గ్రేడ్ల వారీగా వారికి బోధించాలి. దీనిలో భాగంగా ప్రతిరోజూ సబ్జెక్ టీచర్లు విద్యార్థులకు ప్రత్యేక తరగతులతో పాటు పాఠ్యాంశాల్లోని ముఖ్యమైన పాఠ్యాంశాలను వివరించి ఐదారు ముఖ్యమైన ప్రశ్నలతో స్లిప్ టెస్టులు ప్రతిరోజూ నిర్వహించాలి.

– రోజుకు మూడు పీరియడ్ల చొప్పున...

వార్షిక పరీక్షలు మొదలయ్యాక హిందీ పరీక్షకు మధ్యలో మూడు రోజులు సమయం ఉంది. ఈ మూడు రోజులు విద్యార్థులు పాఠశాలకు హాజరు కావాల్సి ఉంటుంది. సబ్జెక్టు టీచర్ వారికి రోజుకు మూడు పీరియడ్లు నిర్వహించి సబ్జెక్టులో మెరుగైన మార్కులు సాధించేలా శిక్షణ ఇస్తారు. మొదటి పీరియడ్లో రివిజన్, రెండో పీరియడ్ ప్రాక్టీస్ టెస్ట్, మూడో పీరియడ్లో సమాధాన పత్రాలు దిద్ది తప్పులు సరిచేయడం వంటివి చేస్తారు. గంట సమయంలో 20 నిమిషాలు పాఠ్యాంశ బోధన, 40 నిమిషాలు సమాధానాలు రాసేందుకు కేటాయిస్తారు. ఇలా ప్రతీరోజు సబ్జెక్టు సాధన చేయిస్తారు. ఇలా ప్రతి పరీక్షకు మూడు నుంచి ఐదు రోజుల సమయం ఉంటుంది. మధ్యలో పండుగలు, ఆదివారాలు మినహా యిస్తే మూడు నుంచి నాలుగు రోజుల సమయం లభిస్తుంది.

– పరీక్షల టైం టేబుల్ ఇలా.....

పదోతరగతి పరీక్షల టైం టేబుల్ ఇలా ఉంది. 14న తెలుగు, 18న హిందీ, 23న ఇంగ్లీష్, 28న గణితం, ఏప్రిల్ 2న ఫిజికల్ సైన్స్, 7న బయోలజీ, 13న సాంఘికశాస్త్రం, 14న ఒకేషనల్ పరీక్షలు ఉంటాయి. ప్రస్తుతం వార్షిక పరీక్షలకు కేవలం 11 రోజుల గడువు మాత్రమే ఉంది. ఈలోగా విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయడానికి, వార్షిక పరీక్షలు ప్రారంభమైన తర్వాత మూడు నుంచి ఐదు రోజుల గ్యాప్ పీరియడ్లో కూడా విద్యార్థులను పాఠశాలలకు రప్పించి ఉపాధ్యాయులు పరీక్షలకు సిద్ధం చేయాల్సి ఉంటుంది.

.

# బాధితులకు త్వరితగతిన న్యాయం కల్పించాలి

మొత్తం 12 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు స్వయంగా స్వీకరించి బాధితులతో నేరుగా మాట్లాడారు.ప్రతి అర్జీని శ్రద్ధగా పరిశీలించిన ఎస్పీ సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో తక్షణం సంప్రదించి చట్టపరమైన చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు.బాధితులకు ఆలస్యం లేకుండా న్యాయం జరిగేలా పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,"ప్రజల నమ్మకం పోలీస్ శాఖకు అత్యంత ముఖ్యమైనది.ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను తెలియజేయవచ్చు.ఎక్కడైనా న్యాయం జరగలేదని భావిస్తే జిల్లా స్థాయిలో మమ్మల్ని సంప్రదించాలి"అని పేర్కొన్నారు.భూ వివాదాలు,ఆస్తి సమస్యలు,కుటుంబ కలహాలు వంటి అంశాల్లో చట్టపరమైన పరిష్కారమే తీసుకువస్తామని స్పష్టం చేశారు.ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారమయ్యాయో నిరంతరం సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందిస్తున్నామని తెలిపారు.సోమవారం అందిన ఫిర్యాదులలో కొడుకు,కూతురు అన్నం పెట్టడంలేదని 01,గుంటూరు ఎ.సి గోదాములో మిర్చి బస్తాల మాయం ఘటనపై 01,భూ వివాదాలు 01,ప్లాట్ వివాదాలు 04, భార్యాభర్తల గొడవలు 01,ఇతర సమస్యలు 04,మొత్తంగా12 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలకు పారదర్శకమైన,వేగవంతమైన సేవలు అందించడమే లక్ష్యమని జిల్లా ఎస్పీ తెలిపారు.

## డీసీఎం ఢీకొని ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు



కల్వకుర్తి, మార్చి 2 (ప్రజా జ్యోతి ) : డీసిఎం ఢీకొట్టి ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ఘటన సోమవారం కల్వకుర్తి మండలం మార్చాల స్టేజి సమీపంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కల్వకుర్తి మండలం మాచర్ల గ్రామానికి చెందిన చాంద్ పాషా (64), ఊరుకొండ మండలం గుండ్లగుంటపల్లి గ్రామానికి చెందిన రాములు ఇద్దరూ కల్వకుర్తి నుంచి టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై గుండగుండ్లపల్లి వెళు తున్నారు. మార్గ మధ్యలో మార్చాల స్టేజి వద్ద రోడ్డు క్రాస్ చేస్తుండగా ఎదురుగా వస్తున్న ఏపీ 29 యు 2507 నెంబర్ గల డీసీఎం ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు అంబులెన్స్ కు సమాచారం ఇచ్చారు. అంబులెన్స్ లో క్షతగాత్రులను కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చాంద్ పాషా (64) మృతి చెందారు.తీవ్ర గాయాలైన రాములను మెరుగైన వైద్యం కోసం ఎస్వీఎస్ ఆసుపత్రికి తరలించారు. దీంతో రెండు గ్రామాలలో విషాదఛాయలు నెలకొన్నాయి

## పెద్దమారూర్ గ్రామంలో భక్తిశ్రద్ధలతో కామదహనం...

చిన్నంబావి, మార్చి 2(ప్రజాజ్యోతి) చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామంలో కామదహనం వేడుకలు గ్రామస్తులు సోమవారం ఘనంగా నిర్వహించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిర్వహించే ఈ ఘట్టశీ తర్వాత రోజు హోలీ జరుపుకోనున్నారు. గ్రామంలో గ్రామ రైతులు గ్రామ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన కామ దహన కార్యక్రమంలో కరోబార్ ప్రసాద్, బిచ్చ రావు, బాలస్వామి, శ్రీనివాసులు, దాసరి వెంకటస్వామి, అంబన్న, కృష్ణ,శివ, పురేందర్, వెంకటేశ్వర్లు, బాలరాజు తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలు గ్రామంలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పాయి.



## ఇంటర్ పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలి

గద్వాల మార్చి 02(ప్రజా జ్యోతి ప్రతినిధి):ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను అత్యంత పకడ్బందీగా,పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షల కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మిక తనిఖీ చేశారు. కళాశాలలో ఇంటర్ పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు.విద్యార్థుల హాజరు వివరాలు,సీసీ కెమెరాల ఏర్పాటు,వాటి పనితీరు,ఫ్లయింగ్,సెట్టింగ్ స్క్వాడ్ పర్యవేక్షణ తదితర వివరాలను పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ కలెక్టర్కు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థులు,ఇన్విజిలేటర్లు,ఇతర సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లోనూ మొబైల్ ఫోన్లు,ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రంలోకి తీసుకురాకుండా క్షుణ్ణంగా తనిఖీలు చేయాలన్నారు.వైద్య సిబ్బంది పరీక్షలు ముగిసే వరకు అందుబాటులో ఉండాలన్నారు.పరీక్ష అనంతరం జవాబు పత్రాలు సహా ఇతర అవసరమైన పత్రాలను నిబంధనల ప్రకారం భద్రతా ప్రమాణాలు పాటిస్తూ సురక్షితంగా సంబంధిత తపాలా కార్యాలయంకు పంపించాలన్నారు.అనంతరం పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు.ఈ పర్యటనలో చీఫ్ సూపరింటెండెంట్ రాజేశ్వర్,పరీక్ష కేంద్రం ఇతర అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి

మహబూబ్నగర్, మార్చి 02 (ప్రజా జ్యోతి బ్యూరో) ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత అధికారులు తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్త ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఇంచార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ హరిప్రియతో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. మొత్తం 148 దరఖాస్తులు అందగా, ల్యాండ్ సర్వే, రెవెన్యూ, గృహ నిర్మాణం, వృద్ధాప్య పెన్షన్లు, మున్సిపాలిటీ, పంచాయతీ తదితర శాఖలకు సంబంధించిన సమస్యలు అధికంగా ఉన్నట్లు తెలిపారు. మండల తహశీల్దార్లు, ఎం.పి.డి.ఓలతో ఆన్లైన్లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మిడ్జిల్ మండలంలో పాఠశాల ఆక్రమణ, పెన్షన్ సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. వృద్ధులు నిరాదరణకు గురైన ఫిర్యాదులపై ఆర్.డి.ఓకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. ప్రతి సోమవారం మండల ప్రజావాణి కార్యక్రమానికి తహశీల్దార్, ఎం.పి.డి.ఓ, ఎం.పి.ఓ హాజరై ప్రజల సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలని పేర్కొన్నారు.ఇంచార్జి అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ సి.ఎం. ప్రజావాణి, జిల్లా ప్రజావాణిలో పెండింగ్లో ఉన్న ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు తమకు కేటాయించిన గురుకులాలు, హాస్టళ్లను ఫిబ్రవరి నెలకు సంబంధించి తనిఖీలు పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జడ్.పి.సి.ఈ.ఓ వెంకటరెడ్డి, డి.ఆర్.డి.ఓ నర్సింహులు, ఆర్.డి.ఓ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

కల్వకుర్తి, మార్చి 2 (ప్రజా జ్యోతి ) : కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన బాలస్వామి గుండెపోటుతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. గ్రామపంచాయతీ నుంచి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి మార్చాల గ్రామానికి మృతుడు బాలస్వామి వాటర్ మెన్ గా సేవలందిచారని, మంచి వర్కర్ ని కోల్పోవడం బాధాకరమన్నారు. బాలస్వామి కుటుంబానికి అన్నివేళ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రమేష్, ఉప సర్పంచ్ నిజాముద్దీన్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.



# పేట కలెక్టరేట్ లో ఘనంగా దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 02( ప్రజా జ్యోతి)**

దివంగత శాసనసభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ ఫణిందర్ రెడ్డి శ్రీ పాద రావు చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ....

శాసనసభ సభాపతి పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు దుద్దిళ్ల శ్రీపాదరావు అని అభివర్ణించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ గా పనిచేసిన ఆయన ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో విశిష్ట పాత్ర పోషించారని తెలిపారు. ప్రభుత్వం అధికారికంగా ఆయన జయంతిని నిర్వహించడం గౌరవకరమైన విషయమని పేర్కొన్నారు.దుద్దిళ్ల శ్రీపాద రావు02 మార్చి 1935న జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ధన్వాడ గ్రామంలో జన్మించారనీ, స్వగ్రామంలో ప్రాథమిక విద్యను పూర్తిచేసి, మంథనిలో ఉన్నత విద్యను అభ్యసించారని, ఆ తర్వాత హైదరాబాద్ లో ఇంటర్మీడియట్, బి.ఎస్సి., ఆర్ట్స్ , లా విద్యలను అభ్యసించారనీ ఆయన తెలిపారు. కాగా విద్యార్థి దశ నుంచే ప్రజా సేవా కార్యక్రమాలలో శ్రీ పాద రావు చురుకుగా పాల్గొని నాయకత్వ లక్షణాలను ప్రదర్శించారన్నారు.తెలంగాణ ప్రాంతానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడైన ఆయన, ధన్వాడ గ్రామ సర్పంచ్గా పలు మార్లు సేవలందించారు. మంథని నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజల విశ్వాసాన్ని పొందారన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్గా బాధ్యతలు స్వీకరించి విశిష్ట సేవలందించారనీ చెప్పారు.స్పీకర్ గా ఆయన నిష్పాక్షికత, క్రమశిక్షణ, ప్రజాస్వామ్య విలువల పట్ల అంకితభావంతో సభా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించారన్నారు. పార్టీలకు



అతీతంగా గౌరవం పొందిన నాయకుడిగా గుర్తింపు పొందారని, సభ గౌరవాన్ని కాపాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషించారని ఆయన తెలిపారు.గ్రామాభివృద్ధి, బలహీన వర్గాల సంక్షేమం, ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన కృషి విశేషమైనదని సరళత, సమగ్రత, నిబద్ధత ఆయన వ్యక్తిత్వ లక్షణాలుగా నిలిచాయన్నారు.1999 ఏప్రిల్ 13 న కరీంనగర్ జిల్లా అన్నారం గ్రామ సమీపంలో దుర్మరణం చెందారని, ఆయన సేవలు, ప్రజాస్వామ్య పరిరక్షణలో చూపిన అంకితభావం, ప్రజా సేవ పట్ల నిబద్ధత భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఎస్ డీ సీ రాజేందర్ గౌడ్, డిఆర్డిఓ మొగులప్ప, కలెక్టరేట్ ఏ వో శ్రీధర్, డిపిఆర్ఓ రషీద్, ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ అబ్దుల్ ఖలీల్, హౌసింగ్ పీడీ శంకర్ నాయక్, డిపిఓ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 21 ఫిర్యాదులు



నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 02( ప్రజా జ్యోతి)

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలనీ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణింధర్ రెడ్డి,అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 21 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య విలువలకు ప్రతీక దుద్దిల్ల శ్రీపాదరావు

## జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు

**గద్వాల మార్చి 02(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

జోగుళాంబ గద్వాల్ జిల్లా పోలీసు కార్యాలయంలో దుద్దిల్ల శ్రీపాదరావు జయంతిని ఘనంగా నిర్వహించారు.జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు,ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి వారి సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ సభాపతిగా శ్రీపాదరావు ప్రజాస్వామ్య పరిరక్షణలో విశేష కృషి చేశారని తెలిపారు.శాసనసభను నిష్పక్షపాతంగా,గౌరవప్రదంగా నడిపిస్తూ అధికార--విపక్షాలకు సమాన అవకాశాలు కల్పించిన నాయకుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు.శాసనసభ గౌరవం,నియమావళి పటిష్టతకు ఆయన చేసిన సేవలు ఆదర్శనీయమని కొనియాడారు.ప్రజల సమస్యలను శాసనసభలో బలంగా ప్రస్తావిస్తూ,సరళ జీవనం,ఉన్నత విలువల రాజకీయాలకు ప్రతీకగా నిలిచిన మహనీయుడని ఎస్పీ గుర్తుచేశారు.ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి ప్రజాసేవలో ముందంజలో ఉండాలని పోలీసు సిబ్బందికి పిలుపునిచ్చారు.జిల్లా పోలీసు శాఖ శాంతి భద్రతల పరిరక్షణలో మరింత కట్టుదిట్టంగా పనిచేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె.శంకర్, పోలీస్ కార్యాలయ ఏవో సతీష్ కుమార్,గద్వాల డి.ఎస్పీ.వై.మొగిలయ్య,ఏ.ఆర్.






డి.ఎస్పీ.టి నరేందర్ రావు,ఆర్.ఐ లు నరేష్(అడ్మిన్),వెంకటేష్ ఎమ్.టి.ఓ.,అల్లంపూర్ సర్కిల్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్,ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఏడవ వార్డులో డ్రైనేజీ పరిసరాలను పరిశీలించిన కౌన్సిలర్ భరత్

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 02 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట జిల్లాలో 7 వ వార్డ్ అశోక్ నగర్ లో చర్చి ముందు రోడ్ డ్రైనేజీ క్లీనింగ్ ను దగ్గర ఉండి పర్యవేక్షణ చేస్తున కాన్సిలర్ భరత్ ఇదే విధంగా వార్డ్ లోని ప్రతి కాలనీ లో పారిశుధ్య పనులను ఎప్పటికప్పుడు నిర్వహించాలని వార్డులో ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని కౌన్సిలర్ భరత్ మున్సిపల్ సిబ్బందికి సూచనలు చేశారు,ఈకార్యక్రమం లో వార్డ్ సభ్యులు మరియు పట్టణ సీనియర్ నాయకులు శేఖర్ రెడ్డి మైనారిటీ నాయకుడు నదీమ్ పళ్ళ వెంకట్రాములు పాల్గొనడం జరిగినది.



# హోలీ పండుగను సంప్రదాయ పద్ధతుల్లో సహజ సిద్ధమైన రంగులతో జరుపుకోవాలి

## హోలీ పండుగ సందర్భంగా జిల్లావ్యాప్తంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు.

## లోతట్టు ప్రదేశాల్లో స్నానాల సమయంలో యువత జాగ్రత్తలు పాటించాలి

## జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 02( ప్రజా జ్యోతి)

నారాయణపేట జిల్లా: హోలీ పండుగ సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు చర్యలు తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్పీ డాక్టర్ వినీత్ జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బందికి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలంతా హోలీ పండుగను ప్రశాంత వాతావరణంలో, సాంప్రదాయ పద్ధతుల్లో, సహజ సిద్ధమైన రంగులతో జరుపుకోవాలని సూచించారు.

హోలీ పండుగతో పాటు రంజాన్ మాసం కూడా కొనసాగుతున్నందున మతసామరస్యాన్ని కాపాడుతూ పరస్పర గౌరవంతో పండుగలు నిర్వహించుకోవాలని తెలిపారు. మత పెద్దలతో సమన్వయం చేసుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. అతివేగం, రష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ వంటి చర్యలను పూర్తిగా నివారించాలని సూచించారు. ప్రధాన చౌరస్తాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడంతో పాటు ముఖ్య ప్రదేశాల్లో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసి నిరంతర పెట్రోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఇష్టం లేని వ్యక్తులపై, వాహనాలపై లేదా బహిరంగ ప్రదేశాల్లో బలవంతంగా రంగులు, రంగు నీళ్లు చల్లకూడదని స్పష్టం చేశారు. బైకులు, కార్లలో గుంపులుగా తిరిగి శాంతి భద్రతలకు భంగం కలిగించవద్దని హెచ్చరించారు. హోలీ అనంతరం చెరువులు, కుంటలు, లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు చేసే సమయంలో యువత తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని, అవసరమైతే అక్కడ కూడా బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల కార్యకలాపాలను గమనిస్తూ వారికి సరైన మార్గనిర్దేశం చేయాలని విజ్ఞప్తి చేశారు.

జిల్లా ప్రజలంతా శాంతియుతంగా, భద్రంగా హోలీ పండుగను జరుపుకుని పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ కోరారు.



# ప్రతి నెల చివరి వారంలో పౌర హక్కుల దినం నిర్వహించాలి.

**మండల స్థాయి అధికారులతో అవగాహన కల్పించాలి.**
**ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం**
**గంధం నాగరాజ్, మీసాల రామన్న.**

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.వనపర్తి జిల్లాలో 15 మండలాలలో ప్రతి నెల లాస్ట్ వారంలోని పౌర హక్కుల దినం నిర్వహించి, దళిత సంఘాలు ప్రజాసంఘాలకు ప్రతి మండలంలో సమాచారాన్ని ఇచ్చి అంటరానితనాన్ని రూపుమాపాలని, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్, గంధం నాగరాజ్, తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు, మీసాల రామన్న మాదిగ సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ సునీత రెడ్డి, డి.ఎస్.పి వెంకటేశ్వరరావు లు ప్రత్యేక చొరవ తీసుకొని, వనపర్తి జిల్లాల్లో ఉన్న సిఐ లు వనపర్తి సీఐ సుగంధ రత్నం, కొత్తకోట సిఐ. రాంబాబు, ఆత్మకూరు సీఐ శివ కుమార్, మండలలో స్థాయి ఎస్ఐలకు, ఎమ్మార్వోలకు, ఎంపీడీవోల ఆధ్వర్యంలో దళిత సంఘాల, ప్రజాసంఘాల నాయకులు అందరితో కలిసి పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి, ప్రతి గ్రామంలో కుల నిర్మూలన, అంటరానితనం, దేవాలయ ప్రవేశం, కుల నిర్మూలన కోసం దళిత కులాలతో కలిసి సహపంక్తి భోజనం చేయాలని, వివిధ శాఖలో ఉన్న జిల్లా ఆఫీసర్ లందరూ పాల్గొనాలని, కలెక్టర్ కు వినతిపత్రంలో ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకుడు చిట్యాల కర్ణాకర్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# రమనీయం.. కమనీయం దేవరకొండ విజయ రష్మిక రిసెప్షన్

**- తులసి మాతకు ప్రత్యేక పూజలు**
**- స్వగ్రామం తుమ్మన్ పేటలో పండుగ వాతావరణం**
**-అభిమానులకు... జోష్ నింపిన నూతన దంపతులు**
**- రిసెప్షన్లో పాల్గొన్న ఎంపీ మాజీ మంత్రి**

నాగర్ కర్నూల్ మార్చ్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)

నాగర్ కర్నూలు జిల్లా బల్మూరు మండలం తుమ్మంపేట విజయ దేవరకొండ స్వగృహంలో సోమవారం విజయ దేవరకొండ రష్మిక మందాన పెండ్లి రిసెప్షన్ వేడుకలు రమణీయం కమనీయంగా వేలాది మంది సమక్షంలో రిసెప్షన్ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ముందుగా నూతన దంపతులు తెలంగాణ సాంప్రదాయ బద్ధంగా తులసి మాతకు పూజలు చేసి అనంతరం ఏర్పాటు చేసిన వేద పండితుల వేద మంత్రాల నడుమ లక్ష్మీనరసింహస్వామి వ్రతం వేడుకలు కోలాటాలు కూచిపూడి నృత్యాల నడుమ నిర్వహించారు. దేవరకొండ విజయ్ స్వగ్రామంలో అభిమానుల నడుమ వీఐపీలు మాజీ మంత్రి పోతుగంటి రాములు, ఎంపీ మల్లు రవి, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బదవత్ సంతోష్ నాయక్ ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు వేడుకలను తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన స్టేజి వద్దకు వచ్చి వేలాది మంది అభిమానులకు నూతన దంపతులు అభివాదం తెలుపగా..? ఇండియన్ పాన్ స్టార్ ఐకాన్ దేవరకొండ విజయ రష్మిక మందాన దంపతులకు చూసి స్వగ్రామం అభిమానుల సంతోషం వ్యక్తపరిచారు. రిసెప్షన్ వేడుకలకు విఐపి లకు మీడియా ప్రతినిధులకు ప్రత్యేకంగా పాసులు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా డీఎస్పీ పల్లె శ్రీనివాస్, సీఐ నాగార్జున బల్మూరు మండల ఎస్సై రాజేందర్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



పాన్ ఇండియా స్టార్ దేవరకొండ విజయది తుమ్మన్ పెట్ గ్రామం

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలం తుమ్మన్పేట గ్రామానికి చెందిన గోవర్ధన్ రావు మాధవి దంపతులకు పుట్టిన ఇద్దరి సంతానంలో విజయ దేవరకొండ, ఆనంద్ దేవరకొండ ఇద్దరు కుమారులు ఉన్నారు. సినిమా హీరో పాన్ ఇండియా ఐకాన్ స్టార్ తుమ్మన్ పెట్ గ్రామంలో జన్మించడం జరిగింది. హీరో తన స్వగ్రామం లో రిసెప్షన్ వేడుకలు జరుపుకోవాలడం అభినందనీయమని పలు రాజకీయ నాయకులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అచ్చంపేట నియోజకవర్గంలో 9వ తరగతి పదవ తరగతిలో ఉత్తీర్ణత శాతం సాధించిన మెరిట్ విద్యార్థులకు ప్రతి విద్యార్థికి పదివేల రూపాయలు ఇస్తామని హీరో దేవరకొండ ప్రకటించారు. రిసెప్షన్ వేడుకలు వచ్చిన ప్రముఖులకు మీడియా ప్రతినిధులకు 52 రకాల వంటకాలతో భోజనాలు ఏర్పాటు చేసి తాంబూలాలు అందించారు

# ప్రజలు సహజ రంగులతో శాంతియుతంగా పండుగ జరుపుకోవాలి

**:జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు**

గద్వాల మార్చి 02(ప్రజా జ్యోతి ప్రతినిధి):హోలీ పండుగ సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు,పోలీసు అధికారులకు,సిబ్బందికి హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలంతా హోలీ పండుగను ప్రశాంత వాతావరణంలో,సాంప్రదాయ పద్ధతుల్లో,సహజ సిద్ధమైన రంగులతో జరుపుకోవాలని సూచించారు.హోలీ పండుగతో పాటు రంజాన్ మాసం కొనసాగుతున్న నేపథ్యంలో మత సామరస్యాన్ని కాపాడుతూ పరస్పర గౌరవంతో పండుగలు నిర్వహించుకోవాలని కోరారు.మత పెద్దలతో సమన్వయం చేసుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు.ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు.అతివేగం,రష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ వంటి ప్రమాదకర చర్యలను పూర్తిగా నివారించాలని సూచించారు. ప్రధాన చౌరస్తాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడంతో పాటు కీలక ప్రదేశాల్లో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసి నిరంతర పెట్రోలింగ్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఎవరైనా ఇష్టం లేకుండా వ్యక్తులపై,వాహనాలపై లేదా బహిరంగ ప్రదేశాల్లో బలవంతంగా రంగులు,రంగు నీళ్లు చల్లరాదని స్పష్టం చేశారు.బైకులు,కార్లలో గుంపులుగా తిరిగి శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలు చేయవద్దని హెచ్చరించారు.హోలీ అనంతరం చెరువులు,కుంటలు,లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు చేసే సమయంలో యువత తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అవసరమైతే ఆ ప్రాంతాల్లో కూడా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేసినట్లు తెలిపారు.తల్లిదండ్రులు తమ పిల్లల కార్యకలాపాలను గమనిస్తూ వారికి సరైన మార్గనిర్దేశం చేయాలని విజ్ఞప్తి చేశారు.జిల్లా ప్రజలంతా శాంతియుతంగా,భద్రంగా హోలీ పండుగను జరుపుకుని పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ కోరారు.



# పరీక్షా కేంద్రాన్ని పర్యవేక్షణ చేసిన జిల్లా పరీక్షల నియంత్రణ కన్వీనర్

**మల్దకల్ మార్చి 02(ప్రజా జ్యోతి)’**

ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్దకల్ లో జరుగుతున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో భాగంగా సోమవారం మొదటి సంవత్సరం మ్యాథ్స్,వృక్ష శాస్త్రం,పొలిటికల్ సైన్స్ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు సిఎస్ నరసింహులు,డిపార్ట్మెంటల్ అధికారి శేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మొదటి సంవత్సరంలో ఇంగ్లీష్ పరీక్షకు గాను మొత్తం165 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 163 మంది హాజరైనట్లు,ఇద్దరు గైర్హాజరు అయినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాన్ని జిల్లా పరీక్షల నియంత్రణ కమిటీ కన్వీనర్ ఎం.హృదయ రాజు,ఫ్లయింగ్ స్క్వాడ్ పద్మ బృందం పరిశీలించి ప్రశాంతంగా జరుగుతుండడం పట్ల సంతృప్తి వ్యక్తం తెలిపారు.

# ఖాజీపూర్ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన గ్రామ సర్పంచ్

**గర్భిణీలకు,బాలింతలకు పిల్లలకు పౌష్టికాహారం అందించాలి**



**మద్దూర్ మండల ప్రతినిది ప్రజాజ్యోతి మార్చి02:**

నారాయణపేట జిల్లా మద్దూర్ మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామ అంగన్వాడీ కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ యం.సాయప్ప సందర్శించారు.ఈ సందర్భంగా కేంద్రంలో చిన్నారులు,గర్భిణీలు మరియు బాలింతలకు అందిస్తున్న సేవలను పరిశీలించారు.బాలింతలకు సరైన పౌష్టికాహారం అందించడం అత్యంత అవసరమని సర్పంచ్ తెలిపారు.తల్లుల ఆరోగ్యం బాగుంటేనే పిల్లల ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని పేర్కొన్నారు.ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం, సప్లిమెంట్లు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు.కేంద్రంలో పారిశుద్ధ్యం,తాగునీటి సదుపాయాలు,పిల్లల హాజరు తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకుని,లోపాలుంటే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.వండిన అన్నమును గ్రామ సర్పంచ్ పరిశీలించారు.బాలింతలకు పెట్టే అన్నం నాణ్యత లేదని మరొకసారి ఇలా జరిగితే మంచిది కాదు అని అన్నారు.విద్యార్థులకు మరియు బాలింతలకు గుడ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దలు,మహిళలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెన్వార్ గ్రామంలో గ్రామసభ నిర్వహించిన సర్పంచ్

**మద్దూర్ మండల ప్రతినిది ప్రజాజ్యోతి మార్చి02:**

మద్దూర్ మండలంలోని చెన్వార్ గ్రామంలో గ్రామ సర్పంచ్ తిరుపతి రెడ్డి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి సంబంధించి పలు ముఖ్యమైన తీర్మానాలు ఆమోదించుకున్నారు.కొత్త గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం కోసం సర్పంచ్ స్వయంగా భూమి ఇవ్వడం సభలో ప్రశంసలు అందుకుంది.అలాగే మహిళా సంఘం భవనం నిర్మాణం,ఇతర అభివృద్ధి పనులపై కూడా చర్చించి తీర్మానాలు తీసుకున్నారు.గ్రామంలో ఉన్నటువంటి పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సర్పంచ్ పిలుపునిచ్చారు.



# యాదవుల పట్ల కాంగ్రెస్‌కు చిన్నచూపా?

## నరసింహా యాదవ్ అరెస్ట్ ఘటనతో జడ్చర్లలో బీసీ రాజకీయాలపై కొత్త చర్చ

జడ్చర్ల, మార్చి 02, ప్రజా జ్యోతి

జడ్చర్ల పట్టణంలో యాదవ సంఘం నాయకులు చేసిన వ్యాఖ్యలు స్థానిక రాజకీయాలను మాత్రమే కాకుండా రాష్ట్ర స్థాయి రాజకీయ సమీకరణాలను కూడా కదిలించేలా ఉన్నాయి. ఇటీవల ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఏఐ సమ్మిట్ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యూత్ విభాగం తరఫున నిరసన తెలుపుతూ అరెస్టైన జడ్చర్లకు చెందిన నరసింహా యాదవ్ కుటుంబాన్ని పరామర్శించిన యాదవ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకట నరసయ్య యాదవ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. యాదవులు ప్రతి ఉద్యమంలో ముందుంటారని, రాజకీయ చరిత్రలో వారి పాత్ర అపారమని, అలాంటి వర్గానికి చెందిన యువకుడు పార్టీ పిలుపునకు స్పందించి అరెస్టయినా అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు కనీసం కుటుంబాన్ని పరామర్శించకపోవడం బాధాకరమని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు సాధారణ విమర్శలు కావని, బీసీ వర్గాల్లో పెరుగుతున్న అసంతృప్తికి ప్రతీకగా చూడాల్సిన అవసరం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తెలంగాణ రాజకీయాల్లో బీసీలు కీలక ఓటు బ్యాంక్‌గా ఉండటం తెలిసిందే. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో యాదవులు సామాజికంగా, రాజకీయంగా ప్రభావవంతమైన వర్గం. అలాంటి వర్గం నుంచి వచ్చిన ఈ విమర్శలు కాంగ్రెస్ పార్టీకి హెచ్చరికగానే పరిగణించవచ్చు.

ఈ సందర్భంలో కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ జడ్చర్లకు వస్తారని వచ్చిన వార్తలు, ఆ తర్వాత పర్యటన రద్దయినట్లు ప్రచారం జరగడం కూడా అనుమానాలకు తావిస్తోంది. ఒకవేళ ఆయన వచ్చి కుటుంబాన్ని పరామర్శించి ఉంటే, అది బీసీ వర్గాలకు బలమైన రాజకీయ సందేశంగా ఉండేదని స్థానిక నాయకులు అభిప్రాయపడుతున్నారు. పర్యటన రద్దు కావడం వల్ల వర్గాల్లో నిరాశ నెలకొన్నట్లు తెలుస్తోంది. “ఇదే ఘటన రెడ్లకో లేదా ఇతర వర్గాలకు జరిగితే ఇలాగే ఉండేదా?” అన్న ప్రశ్న నేరుగా కుల సమీకరణాల రాజకీయాలపై దృష్టి సారిస్తోంది. ఇది కేవలం జడ్చర్ల పరిమిత సమస్యగా కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా బీసీ వర్గాల్లో చర్చకు దారితీసే అంశంగా మారే అవకాశం ఉంది. బీసీలను కేవలం జెండాలు మోసే వారిగా కాకుండా, అధికార భాగస్వాములుగా గుర్తించాల్సిన అవసరం ఉందని యాదవ సంఘం



స్పష్టం చేసింది. ఇలాగే కొనసాగితే భవిష్యత్‌లో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించడం ద్వారా వారు రాజకీయంగా మరింత చురుకుగా వ్యవహరించబోతున్న సంకేతాలు ఇచ్చారు.

జడ్చర్ల రాజకీయ సమీకరణాల్లో యాదవ వర్గం పాత్ర చిన్నది కాదు. స్థానిక ఎన్నికలు, శాసనసభ ఎన్నికల్లో వారి మద్దతు కీలకంగా ఉండే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఈ అంశాన్ని ఎంత త్వరగా పరిష్కరిస్తుందో అనేది ఆసక్తికరంగా మారింది. ఒకవైపు బీసీలకు ప్రాధాన్యం ఇస్తున్నామని ప్రకటించే కాంగ్రెస్, మరోవైపు స్థానిక స్థాయిలో వచ్చిన ఈ విమర్శలను ఎలా ఎదుర్కొంటుందో చూడాలి. రాజకీయంగా చూస్తే, ఇది ప్రతిపక్షాలకు కూడా ఒక అవకాశం. బీసీ వర్గాల అసంతృప్తిని తమకు అనుకూలంగా మలుచుకునే ప్రయత్నాలు జరిగే అవకాశాన్ని రాజకీయ వర్గాలు కొట్టిపారేయలేవు. మొత్తంగా చూస్తే, నరసింహా యాదవ్ అరెస్ట్ ఘటన జడ్చర్లలో ఒక కుటుంబ పరామర్శ అంశాన్ని మించి, బీసీ రాజకీయ హక్కులు, ప్రాతినిధ్యం, గౌరవం వంటి విస్తృత అంశాలపై చర్చను రేకెత్తించింది. వచ్చే రోజుల్లో ఈ అంశం రాష్ట్ర రాజకీయాల్లో ఎలా మలుపుతీసుకుంటుందో చూడాల్సి ఉంది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు శాంతన్న యాదవ్ గొర్ల సంఘం అధ్యక్షుడు, శ్రీశైలం యాదవ్ నియోజక వర్గ అధ్యక్షుడు, నర్సింలు యాదవ్, సాయిలు యాదవ్, కత్తెర కృష్ణ, రాజు గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# రంజాన్ సందర్భంగా శాంతి కమిటీ సమావేశం

### – మత సామరస్యానికి ప్రాధాన్యం

**మహబూబ్‌నగర్, మార్చి 02 (ప్రజా జ్యోతి బ్యూరో)**

రంజాన్ పండుగను పురస్కరించుకుని మహబూబ్‌నగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశాన్ని డి.ఎస్.పి వెంకటేశ్వర్లు నిర్వహించారు. సమావేశంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, టౌన్ ఇన్స్పెక్టర్ అజాజుద్దీన్, వివిధ మతాల పెద్దలు, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ సమాజంలో మత సామరస్యం అత్యంత ముఖ్యమని, పండుగలు ప్రశాంత వాతావరణంలో జరగేందుకు పోలీసు శాఖ ముందస్తు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు పరస్పర గౌరవంతో కలిసిమెలిసి పండుగలను జరుపుకోవాలని సూచించారు.రంజాన్ పండుగను భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. అపోహలు, వదంతులకు తావులేకుండా సమస్యలు తలెత్తినపుడు వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు.




సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు, ఫేక్ న్యూస్‌లపై కఠిన నిఘా ఉంచినట్లు తెలిపారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. శాంతి కమిటీ సభ్యులు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## గ్రామ పంచాయతీ వర్కర్ల మూడు నెలల పెండింగ్ జీతాలు విడుదల చేయాలి

### టి యు సి ఐ రాష్ట్ర నాయకులు నరసింహ

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చి 0 2( ప్రజా జ్యోతి)

గ్రామ పంచాయతీ కార్మికులకు మూడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని, ఈ బడ్జెట్ సమావేశంలో గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26 వేలు నిర్ణహించాలనితెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎంపీడీవో నారాయణపేట కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. రాష్ట్ర నాయకులు నరసింహ మాట్లాడుతూ మూడు నెలల కార్మికులకు వేతనాలు అందక అప్పుల పాలవుతున్నారని అన్నారు, అనారోగ్యం పాలైన పండుగలు చేసుకోవాలన్న అప్పులు చేసే దుస్థితి ఏర్పడిందన్నారు, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ వర్కర్ల సంబంధించిన పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని లేనిపక్షంలో టియుసిఐ సంఘము ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త సమ్మె చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు . అనంతరం సూపర్డెంట్ కి వినతి పత్రాన్ని అందజేశారు,

కార్యక్రమంలో వివిధ గ్రామాల గ్రామపంచాయతీ వర్కర్స్ కారోబార్ లు పాల్గొన్నారు




## చంద్రగ్రహణంతో ఎల్లుండి హోలీ పండుగ సందడి

**కొల్లాపూర్ మార్చి 2 ప్రజా జ్యోతి**



కొల్లాపూర్ మండలంలో ఉన్న గ్రామాలలో యువతి యువకులు చిన్నారులు పెద్దలు ప్రతి ఒక్కరు మంగళవారం రోజు చంద్రగ్రహణంతో రావడం హోలీ పండుగను ఎల్లుండి బుధవారం రోజు అంగరంగ వైభవంగా గ్రామాలలో హోలీ పండుగ జరుపుకుంటారు. హోలీ పండుగ ఎప్పుడు జరుపుకోవాలని చాలామంది అయోమయంలో ఉన్నారు, తెలంగాణ ప్రభుత్వ క్యాలెండర్ ప్రకారం మార్చి 3 పబ్లిక్ హాలిడే ఉంది. స్కూలు ప్రభుత్వ కార్యాలయాలు పనిచేయవు అయితే రేపు చంద్రగ్రహణం ఉండడంతో మార్చి 4న బుధవారం రోజున హోలీ పండుగ వేడుకలను జరుపుకోవాలని వేద పండితులు చెబుతున్నారు. అదేవిధంగా రేపు రాత్రి కామ దహనం జరుపుకోవాలని పురాణాలు చెబుతున్నాయని పండితుల సమాచారం అదేవిధంగా ప్రజలు గ్రామాలలో జరుపుకుంటారు.

## నారాయణపేట జిల్లా డిపిఓను కలిసిన మద్దూర్ మండల సర్పంచులు



**మద్దూర్ మండల ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి02**

:నారాయణపేట జిల్లా డిపిఓను మద్దూర్ మండల వివిధ గ్రామాల సర్పంచులు మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను తెలియజేశారు.గ్రామ పంచాయతీలకు సంబంధించిన నిధులు,అభివృద్ధి పనులు, పరిపాలనా అంశాలపై ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు.ఈ సందర్భంగా సర్పంచులు తమ గ్రామాల అభివృద్ధికి అవసరమైన సహకారం అందించాలని డిపిఓను కోరారు.అధికారులు సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన డిపిఓ.ఈ కార్యక్రమంలో మద్దూర్ మండల సర్పంచ్ లు పాల్గొన్నారు.

## బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో గోమాతకు ఘనంగా అంత్యక్రియలు

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చ్ 02 (ప్రజా జ్యోతి): అనారోగ్యంతో బాధపడుతూ మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందినటువంటి గోమాతకు బజరంగ్ దళ్ మక్తల్ శాఖ వారు ఘనంగా అంత్యక్రియలు నిర్వహించారు. నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలో ఒక గోవు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ రోజు రోజుకు ఎండ తీవ్రత పెరుగుతుండడంతో సోమవారం మధ్యాహ్నం గోవు తీవ్ర అస్వస్థతకు గురైందని తెలుసుకున్న బజరంగ్ దళ్ మక్తల్ శాఖ కార్యకర్తలు పశు వైద్య నిపుణులతో చికిత్స చేయించినప్పటికీ చికిత్స పొందుతూ గోమాత మృతి చెందడంతో బజరంగ్ దళ్ కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బందితో కలిసి జెసిబి సహాయంతో గోమాతకు ఘనంగా అంత్యక్రియలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ప్రఖండ సాహ సంయోజక్ మూర్తి,ప్రఖండ గోరక్ష సంయోజక్ అనిల్, అక్షయ్,నాగరాజు,నవీన్,వెంకు,రాము, శివ,చెన్నకేశవులు బజరంగ్ దళ్ కార్యకర్తలు ఇతరతులు పాల్గొన్నారు.



# భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన శ్రీశైలం ముంపు నిర్వాసితులు

## -రాలిపోయిన మరో నిర్వాసితుడు... ఇంకెంత మంది చనిపోతే ప్రభుత్వం మేలుకుంటుంది?






చిన్నంబావి మార్చి 2 (ప్రజాజ్యోతి)
శ్రీశైలం ప్రాజెక్టు ముంపు నిర్వాసితుడు మరో ఉద్యమకారుడు కన్నుమూశారు. పెబ్బేర్ మండల పరిధిలోని గుమ్మడం గ్రామానికి చెందిన నిర్వాసితుడు, ఉద్యమకారుడు కురుమయ్య (55) గుండెపోటుతో సోమవారం తెల్లవారుజామున మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే శ్రీశైలం నిర్వాసితుల కమిటీ సభ్యులు గుమ్మడం గ్రామానికి చేరుకుని మృతుని పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.నాలుగు దశాబ్దాలుగా నిర్వాసితుడిగా జీవిస్తూ, జీవో నెంబర్--98 ప్రకారం ఉద్యోగం కోసం నిరంతరం పోరాడిన కురుమయ్య మృతి నిర్వాసిత వర్గాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. అనంతరం కమిటీ సభ్యులు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కురుమయ్య గ్రామంలో మంచిమనసు కలిగిన వ్యక్తిగా గుర్తింపు పొందారని, ఆయన మృతి గ్రామానికి తీరని లోటని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు.ఉద్యోగం కోసం అహర్నిశలు పోరాటంశ్రీశైలం ప్రాజెక్టు నీటిముంపుతో బంగారం లాంటి భూములు ఇళ్లు, కోల్పోయిన నిర్వాసితులకు జీవో--98 ప్రకారం ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ కురుమయ్య దశాబ్దాలుగా ఉద్యమంలో ముందుండి నడిచారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో 188 రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు, రంగాపూర్ సమీపంలో జాతీయ రహదారి దిగ్బంధనం, రాష్ట్ర సచివాలయంలో మంత్రులు, ఐఏఎస్ అధికారులను కలవడం వంటి అనేక ఉద్యమ కార్యక్రమాల్లో ఆయన కీలక పాత్ర పోషించారు.వయస్సు దాటిపోతుందన్న ఆవేదన, టీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి వల్ల తనకు ఉద్యోగం రాకపోవచ్చన్న భయం కురుమయ్యను తీవ్ర మానసిక క్షోభకు గురిచేసిందని నిర్వాసితులు తెలిపారు. ఈ క్రమంలోనే గుండెపోటుతో ఆయన మృతి చెందడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆరోపించారు.
ఇది సహజ మరణం కాదు... ప్రభుత్వ హత్య
కురుమయ్య మృతిని సాధారణ మరణంగా చూడలేమని, నిర్వాసితులపై కొనసాగుతున్న ప్రభుత్వ నిర్లక్ష్యమే ఇందుకు కారణమని ఉద్యమ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు తాలూకాల నుంచి పెద్ద సంఖ్యలో 98 జీఓ నిర్వాసితులు గుమ్మడం గ్రామానికి చేరుకుని కురుమయ్యకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా శ్రీశైలం నిర్వాసితుల కమిటీ సభ్యులు గోవిందు, శ్రీనివాసులు, సుధాకర్ మాట్లాడుతూ---
"జీవో--98ను పూర్తిగా అమలు చేసి అర్హులైన నిర్వాసితులందరికీ తక్షణమే ఉద్యోగాలు కల్పించాలి. ఇది శ్రద్ధాంజలి మాత్రమే కాదు... ఒక హెచ్చరిక. కురుమయ్య ఆశయం కొనసాగుతుంది. నిర్వాసితుల పోరాటం ఆగదు" అని స్పష్టం చేశారు.ఇది కేవలం శ్రద్ధాంజలి కాదు... ఉద్యమ నినాదం
ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే, కురుమయ్య మృతితో చెలరేగిన ఆవేదన ఒక ఉగ్ర ఉద్యమంగా మారడం ఖాయమని నిర్వాసితులు హెచ్చరించారు. ఉద్యోగం దానం కాదని, అది నిర్వాసితుల హక్కు అని, ఆ హక్కు సాధించే వరకూ ఉద్యమం ఆగదని తేల్చిచెప్పారు.ఈ కార్యక్రమంలో గోవిందు, రంగస్వామి, గుమ్మడం సుధాకర్, శ్రీకాంత్, ఎస్. శ్రీనివాసులు, ఎం. దామోదర్, ఉత్తరాయ గౌడ్, పురుషోత్తం, రాఘవేంద్ర శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ



నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ ఖుష్బూ గుప్తాను జిల్లా ఎస్పీ దరావత్ జానకి, రెవెన్యూ అదనపు కలెక్టర్ హరిప్రియ, ఆర్.డి.ఓ నవీన్, జడ్.పి.సి.ఈ.ఓ వెంకటరెడ్డి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిని సునీత, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కృష్ణ, జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డా. రంగా అజ్మీరా తదితరులు కలిసి మొక్కలు, పుష్పగుచ్ఛాలు అందజేసి శు భాకాంక్షలు తెలిపారు

# పేకాట నిర్వహిస్తున్న నలుగురు అరెస్ట్

## --నగదు,వాహనాలు స్వాధీనం:మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్



మద్దూర్ మండల ప్రతినిది ప్రజాజ్యోతి మార్చి02:మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా పేకాట నిర్వహిస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో టాస్క్ ఫోర్స్ మరియు మద్దూర్ పోలీసులు దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి క్రింది వస్తువులను స్వాధీనం చేసుకున్నారు:రూ. 5,400/- నగదు 52 ప్లేయింగ్ కార్డులు మొబైల్ ఫోనుమోటార్ సైకిళ్లుఅరెస్టు అయినవారు:రాంరెడ్డి,జి. పర్వత్ రెడ్డి,జాప్కి శ్రీనివాస్ రెడ్డి పై గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు. అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని,ప్రజలు ఇలాంటి చట్టవిరుద్ధ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు.

# పోగొట్టుకున్న బంగారాభరణాలు బాధితులకు అప్పగించిన పోలీసులు

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చ్ 02 (ప్రజా జ్యోతి):**
సోమవారం రెండు గంటల సమయంలో కృష్ణ మండలం కున్సి గ్రామానికి చెందిన బూదూరోళ్ల ఆర్తి సాగర్ నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని ఓ జ్యువెలర్స్ షాప్ లో వివాహం నిమిత్తం ఒక జత బంగారు కమ్మలు, ఒక బంగారు ముక్కుపుడక మరియు ఒక జత వెండి మెట్టెలు కొనుగోలు చేసి స్వగ్రామానికి ఆటోలో బయలుదేరారు. అదే క్రమంలో మఖ్తల్ పట్టణం నుండి నారాయణపేట క్రాస్ రోడ్ లోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు సమీపంలో బంగారు వెండి ఆభరణాలు ఉన్నటువంటి బ్యాగ్ పోగొట్టుకున్నట్లు గుర్తించిన బాధితులు వెంటనే మఖ్తల్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న మఖ్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తన సిబ్బందితో కలిసి బంగారు ఆభరణాలు మిస్ అయినటువంటి ప్రదేశాలతో పాటు సీసీ కెమెరాల ఫుటేజ్ ను పరిశీలించి, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఆభరణాలను గుర్తించి సురక్షితంగా స్వాధీనం చేసుకున్నారు.తదుపరి వాటిని బాధితులకు అప్పగించడంతో వారు మఖ్తల్ పోలీసులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ ప్రజలు విలువైన వస్తువులు తీసుకువెళ్తున్నప్పుడు మరింత జాగ్రత్తలు పాటించాలని సూచించారు.



# పోక్సో కేసుల్లో కఠిన తీర్పులు

**ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు, 20 ఏళ్ల జైలు శిక్ష**

**బాధితులకు న్యాయం జరిగేలా జిల్లా పోలీసుల దర్యాప్తు ఫలితం**

మహబూబ్‌నగర్, మార్చి 2 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ జిల్లాలో నమోదైన రెండు వేర్వేరు పోక్సో కేసుల్లో ప్రత్యేక సెషన్స్ కోర్టు (అత్యాచారం మరియు పోక్సో కేసుల పరిష్కార న్యాయస్థానం), మహబూబ్‌నగర్ న్యాయమూర్తి తమన్ రాజా రాజేశ్వరి విచారణ పూర్తిచేసి నిందితులకు కఠిన శిక్షలు విధించారు. బాధితులకు న్యాయం జరిగేలా జిల్లా పోలీసుల సమర్థవంతమైన దర్యాప్తు ఫలితంగా ఈ తీర్పులు వెలువడ్డాయి.
చిన్నారిపై దాడి కేసులో జీవిత ఖైదు

07.05.2023న మహబూబ్‌నగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నం.152/2023 కేసులో ఆరు సంవత్సరాల చిన్నారిపై లైంగిక దాడి జరిగిన ఘటనకు సంబంధించి నిందితుడు వరణాసి రాములు అరెస్టు చేయబడ్డాడు. ఘటన అనంతరం పోలీసులు బాధితురాలిని వెంటనే వైద్య పరీక్షలకు పంపించి, సాక్ష్యాధారాలు సేకరించి చార్జిషీట్ దాఖలు చేశారు.
విచారణ అనంతరం కోర్టు నిందితుడికి జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.20,000 జరిమానా విధించింది. అదనంగా బాధితురాలికి రూ.3 లక్షల పరిహారం అందజేయాలని ఆదేశించింది. ఈ కేసు దర్యాప్తులో డీఎస్పీ టి.మహేష్, ఇన్స్పెక్టర్ ఎం.డి.ఎజాజుద్దీన్, ఎస్ఐ రవి ప్రకాష్, ఏఎస్ఐ బాలకృష్ణ, పీసీలు ఎం.డి.రహీం, కృష్ణ, శంకర్ నాయక్, జి.యఘయ్య, ఎం.రాజేశ్వర్ పాల్గొన్నారు.

బాలికను ప్రలోభపెట్టి తీసుకెళ్లిన కేసులో 20 ఏళ్ల శిక్ష

జడ్చర్ల పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నం.17/2021 కేసులో 14 ఏళ్ల బాలికను ప్రలోభపెట్టి ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లిన ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాలికను సురక్షితంగా గుర్తించి, స్టేట్‌మెంట్ నమోదు చేసి పటిష్టమైన ఆధారాలతో చార్జిషీట్ దాఖలు చేశారు. విచారణ అనంతరం కోర్టు నిందితుడు ఎం.డి.సలీంకు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు




రూ.10,000 జరిమానా విధించింది. ఈ కేసు దర్యాప్తులో ఇన్స్పెక్టర్లు జి.వీరస్వామి, కమలాకర్, ఎస్ఐ జయప్రసాద్, ఏఎస్ఐ బాలకృష్ణ, పీసీలు ఎం.డి.రహీం, కృష్ణ, శంకర్ నాయక్, హెడ్ కానిస్టేబుల్ జి.రాములు పాల్గొన్నారు. ఈ రెండు కేసుల్లో సమర్థవంతంగా వాదనలు వినిపించి నిందితులకు శిక్షలు పడేలా కృషి చేసిన ప్రత్యేక ప్రజా అభియోగ అధికారి ఎం.జాన్‌ను జిల్లా ఎస్పీ డి.జానకి ప్రశంసించారు.
బాలలపై లైంగిక దాడుల వంటి నేరాలపై జిల్లా పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని, బాధితులకు న్యాయం జరిగేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు.

# రాహుల్ గాంధీ సమక్షంలో ప్రసంగించే అవకాశం గర్వకారణం

## : డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్

మహబూబ్‌నగర్, మార్చి 2 ( ప్రజా జ్యోతి బ్యూరో ) వికారాబాద్ జిల్లా అనంతగిరిలో పదిరోజులపాటు నిర్వహించిన డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతులు సోమవారం ముగిశాయి. చివరి రోజు కార్యక్రమానికి ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ హాజరై డీసీసీ అధ్యక్షులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ, రాహుల్ గాంధీ నేతృత్వంలో జరిగిన సమావేశంలో తనకు ప్రసంగించే అవకాశం రావడం ఎంతో గర్వకారణమని తెలిపారు. జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం రాహుల్ గాంధీ చేసిన సూచనలు, సలహాలను తూచా తప్పకుండా అమలు చేస్తామని స్పష్టం చేశారు. పదిరోజులపాటు సాగిన ఈ శిక్షణా కార్యక్రమంలో పార్టీ నిర్మాణం, సంస్థాగత బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ వంటి పలు అంశాలపై సమగ్ర అవగాహన కలిగిందన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలపరచి రానున్న రోజుల్లో కేంద్రం, రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకురావడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం సంజీవ్ ముదిరాజ్ కుటుంబ సభ్యులతో కలిసి రాహుల్ గాంధీని మర్యాదపూర్వకంగా కలిశారు. రాహుల్ గాంధీ ఆప్యాయంగా పలకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన భార్య డాక్టర్ ఎ. అనుపమ, అల్లుడు డాక్టర్ శశాంక్, కూతురు వర్షిక, చెల్లెల్లు మాధవి, పల్లవి తదితరులు పాల్గొన్నారు




# అంగన్వాడీ కేంద్రాలను చిన్నారుల తల్లులు సద్వినియోగం చేసుకోవాలి...

**మున్సిపల్ కౌన్సిలర్ కొల్లోజు రాజేష్ కుమార్..**

**చిన్నారులకు అక్షరాభ్యాసంతో పాటు పౌష్టికాహారం పంపిణీ**

కల్వకుర్తి,మార్చ్ 2( ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టిక పదార్థాలను చిన్నారుల తల్లిదండ్రులు గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలని కల్వకుర్తి మున్సిపాలిటీ 22వ వార్డు కౌన్సిలర్ కొల్లోజు రాజేష్ కుమార్ సూచించారు. సోమవారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ కొల్లోజు రాజేష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్ కొల్లోజు రాజేష్ కుమార్ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం ఆయన గర్భిణీ స్త్రీలకు చిన్నారుల తల్లులకు పౌష్టిక ఆహారంతో పాటు గుడ్లు,పాలు,పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రం టీచర్ ఫాతిమా,సిబ్బంది మున్సిపల్ కౌన్సిలర్ కొల్లోజు రాజేష్ కుమార్ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంతియాజ్ ఖాన్, మల్లికార్జున్,శివ,తదితరులు పాల్గొన్నారు.



# స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించిన లిటిల్ ఏంజెల్స్ స్కూల్

**కృష్ణ (ప్రజా జ్యోతి) మార్చ్/ 2/2026/**

కృష్ణ మండలం పరిధిలో టైరోడ్ లిటిల్ ఏంజెల్స్ స్కూల్ లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు , ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులే పాఠశాల నిర్వహణ బాధ్యతలను చేపట్టి తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్‌గా శ్రీవేణి, డీఈఓగా మౌనిక, ఎంఈఓగా ప్రమీల, కరస్పాండెంట్‌లుగా ఉమేష్, కార్తీక్, మేనేజ్‌మెంట్ ప్రతినిధిగా వెంకటేష్, ప్రధానోపాధ్యాయురాలిగా భవాని తమ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు.
అదేవిధంగా మరికొందరు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలను బోధిస్తూ అందరినీ ఆకట్టుకున్నారు. వారు చూపిన నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత వ్యవహారం అందరినీ ప్రశంసలు కురిపించుకునేలా చేశాయి. ఈ స్వయం పరిపాలన దినోత్సవం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ గుణాలు, పరిపాలన నైపుణ్యాలు పెంపొందించడమే లక్ష్యమని పాఠశాల యాజమాన్యం తెలిపింది. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.



# కల్వకుర్తి పట్టణ అభివృద్ధికిసహకరించాలి

## మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్

కల్వకుర్తి,మార్చ్ 2( ప్రజా జ్యోతి ):
కల్వకుర్తి పట్టణ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధవత్ సంతోష్ ను కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ కోరారు. సోమవారం కౌన్సిలర్ లతో కలిసి పూల బొకే ఇచ్చి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కల్వకుర్తిలో నెలకొన్న సమస్యలపై విన్నవించారు. అదే విధంగా వాజ షాపింగ్ కాంప్లెక్స్ దుకాణ సముదాయాలను పెంచాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శానవాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్ లు మబ్బు రామరాజు,కుడుముల చంద్రకాంత్ రెడ్డి,గణేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి మాజీ కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు,చిన్న, నాయకులు మబ్బు సాయిలు,రావుల కేశవులు, పంబల్లకుమార్,బంగారి,పడకంటి వెంకటేష్,దున్న సురేష్, ఏనుగొండ నరేందర్, కృష్ణ, శ్రీను, పరశురాములు తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ వసతి గృహాల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

మహబూబ్‌నగర్, మార్చి 2 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం సహా జిల్లాలోని ప్రభుత్వ ఎస్సీ బాలురు, బాలికల వసతి గృహాల్లో 2026--27 విద్యా సంవత్సరానికి గాను 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి తెలిపారు.ప్రభుత్వ అనుమతి కలిగిన పాఠశాలలు లేదా ప్రయివేటు/కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు అర్హులు. అర్హులైన విద్యార్థుల నుంచి తెలుగుమాధ్యమం, ఇంగ్లీషు మాధ్యమం, బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం కింద దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు ప్రస్తుత డే-స్కాలర్ విద్యార్థులకు సంవత్సరానికి రూ.28,000, హాస్టల్ విద్యార్థులకు రూ.42,000 వరకు ట్యూషన్ ఫీజు మంజూరు చేయబడుతుందని తెలిపారు. (బీ ఏ ఎస్ కింద పాఠశాలల ప్రతిపాదనలు –– పిల్లల ఎంపిక కోసం). 2026--27 విద్యా సంవత్సరానికి గాను యస్సి విద్యార్థులు ప్రభుత్వ గురుకులం లేదా ప్రయివేటు విద్యాసంస్థల్లో ప్రవేశం పొందిన వారు తమ ధృవపత్రాలు, ఆదాయ ధృవీకరణ పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. దరఖాస్తులు ఈ నెల 25.03.2026 లోగా జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ, మహబూబ్‌నగర్ జిల్లా కార్యాలయానికి సమర్పించాలి. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. పూర్తి వివరాలకు జిల్లా కార్యాలయాన్ని లేదా ఫోన్ నంబర్ 08542-220020 ను సంప్రదించాలని సూచించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**మున్సిపల్ కౌన్సిలర్ కొల్లోజు రాజేష్ కుమార్....**

**ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏకలవ్య దుస్తుల పంపిణీ**

కల్వకుర్తి,మార్చ్ 2( ప్రజా జ్యోతి):
ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని కల్వకుర్తి మున్సిపాలిటీ 22వ వార్డు కౌన్సిలర్ కొల్లోజు రాజేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధి 22వ వార్డులోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ కొల్లోజు రాజేష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి మున్సిపల్ కౌన్సిలర్ కొల్లోజు రాజేష్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన ఏకలవ్య దుస్తులను విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు మున్సిపల్ కౌన్సిలర్ కొల్లోజు రాజేష్ కుమార్ ను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంతియాజ్ ఖాన్, మల్లికార్జున్,శివ,తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



కల్వకుర్తి, మార్చ్ 2 (ప్రజా జ్యోతి)
కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామానికి చెందిన మునగచెట్టి బాలస్వామి సోమవారం తెల్లవారుజామున మూడు గంటల ప్రాంతంలో గుండెపోటుతో మృతి చెందారు గ్రామస్తుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, కుటుంబ సభ్యులను ఫోన్ ద్వారా పరామర్శించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. స్థానిక సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్, ద్వారా మృతుని కుటుంబానికి 5000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అధైర్య పడొద్దు మీ కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటామని భరోసానిచ్చారు అందజేసిన వారిలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య, ఉప సర్పంచ్ నిజాముద్దీన్, మాజీ సర్పంచులు దేశం వెంకట్రెడ్డి, వటేపు కృష్ణయ్య, మాజీ ఉపసర్పంచ్ మదన్ మోహన్ రావు, ఎంపిటిసి మల్లేష్ యాదవ్, విజయ డైరీ చైర్మన్ శ్రీశైలం, వార్డు సభ్యులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.